ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వ్యవహార కార్యవిధానం మరియు నిర్వర్తన నియమావళిలోని 77వ నియమం క్రింద ఈ క్రింది తీర్మానాన్ని నేను ప్రతిపాదిస్తున్నాను :

"2006, ప్రభుత్వ సెక్యూరిటీల చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్ధన."

2006, ప్రభుత్వ సెక్యూరిటీల చట్టానికి వర్తింపయ్యే మరియు ఈ చట్టం ద్వారా చేసిన నిబంధనల అన్ని విషయాలకు సంబంధించి 1944, ప్రజా రుణ చట్టం ప్రభుత్వ సెక్యూరిటీలకు వర్తింపుకాదని 2006, ప్రభుత్వ సెక్యూరిటీల చట్టం నిబంధిస్తున్నందననూ ;

మరియు, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన కొన్ని సెక్యూరిటీలు / అంశాలు ఇంకా 1944, ప్రజా రుణ చట్టం క్రింద బకాయిలుగా ఉన్నందననూ.

మరియు ప్రధానంగా అట్టి చట్టానికి సంబంధించిన విషయాంశం భారత రాజ్యాంగం ఏడవ అనుసూచిలోని IIవ జాబితాలోని 43వ నమోదులో పొందుపర్చిన అంశానికి సంబంధించినదిగా ఉన్నందననూ ;

మరియు భారత రాజ్యాంగంలోని 249, 250 పరిచ్ఛేదాలలో నిబంధించినవి మినహా పైన పేర్కొన్న IIవ జాబితాలోని 43వ నమోదులో పొందుపర్చిన అంశానికి సంబంధించి రాష్ట్రాల కోసం అట్టి చట్టాలను చేసే అధికారం పార్లమెంటుకు లేనందననూ.

మరియు 2019, జమ్మూ & కశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టం ద్వారా రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్ వ్యవస్థీకరించిన జమ్మూ & కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించిన నిర్దేశాన్ని తొలగించడానికి 2006, ప్రభుత్వ సెక్యూరిటీల చట్టం క్రింద వర్తింపు కాని 1944, ప్రజా రుణ చట్టం క్రింద జారీ చేసిన ప్రత్యేక సెక్యూరిటీలలో కొన్ని లక్షణాలను చేర్చడానికి మరియు 1944, ప్రజా రుణ చట్టం క్రింద తీసుకున్న చర్యలు / బకాయిలుగా ఉన్న అంశాలకు మద్దతునివ్వడానికి 2006, ప్రభుత్వ సెక్యూరిటీల చట్టాన్ని సవరించడం వాంఛనీయమని అభిప్రాయపడినందునననూ ;

మరియు 2006, ప్రభుత్వ సెక్యూరిటీల చట్టానికి పైన పేర్కొన్న సవరణ చేసిన తర్వాత 1944, ప్రజా రుణ చట్టం ఉనికిలో ఉండనందున రద్దు చేయడం వాంఛనీయమని అభిప్రాయపడినందుననూ,

కాబట్టి, ఇప్పుడు, 252వ పరిచ్ఛేదం (1)వ ఖండాన్ని పురస్కరించుకొని ఈ క్రింది వాటిని సవరణలు చేయడానికి పార్లమెంటుకు సాధికారత ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఇందుమూలంగా తీర్మానిస్తున్నది.

(ఎ) 2019, జమ్మూ & కశ్మీర్ పునర్విభజన చట్టం ద్వారా రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్వ్యవస్థీకరించిన జమ్మూ & కశ్మీర్ ప్రస్తుత స్థితిని ప్రతిబింబించేలా జిఎస్ యాక్ట్ 2006లో ఎక్కడ కనిపించినా జమ్మూ & కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించిన ప్రస్తావనను తొలగించడానికి భారత ప్రభుత్వంచే 2006, ప్రభుత్వ సెక్యూరిటీల చట్టంలో 1వ విభాగాన్ని సవరించడం.

(బి) ప్రభుత్వ సెక్యూరిటీల చట్టం 2006లోని 2వ విభాగంలో పొందుపరిచిన 'ప్రభుత్వ సెక్యూరిటీ' నిర్వచనాన్ని సవరించడం మరియు 1944 పిడి చట్టం కింద జారీ చేయబడిన ప్రత్యేక సెక్యూరిటీల లక్షణాలను చేర్చడానికి, బదిలీ చేయడానికి వీలులేని లక్షణాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వ సెక్యూరిటీల చట్టం 2006 లోని 5వ విభాగంను సవరించడం; మరియు

(సి) 1944 ప్రజా రుణ చట్టం రద్దు కోసం ప్రభుత్వ సెక్యూరిటీల చట్టం 2006లోని 31, 35 విభాగాలను సవరించడం మరియు 1944, ప్రజా రుణ చట్టం కింద తీసుకున్న కొన్ని చర్యలు/ బకాయి అంశాలను పరిరక్షించడానికి వీలుకల్పించడం.

బుగ్గన రాజేంద్రనాథ్

ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి,

వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి & శిక్షణ

మరియు శాసన వ్యవహారాలు,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.